మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం

విశాలాంధ్ర-తెనాలి : బుర్రిపాలెం రోడ్డులోని ఎఎస్ఎన్ ఫార్మసీ కళాశాలలో బుధవారం రెడ్‌క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం కళాశాల సెమినార్ హాల్లో నిర్వహించారు. మాదకద్రవ్యాల వాడకం వలన కలిగే సామాజిక, ఆర్థిక, ఆరోగ్య పరిణామాల గురించి అమరేంద్ర, డా.ఉప్పాలపు పావని ప్రియాంకలు సమగ్ర అవగాహన కల్పించారు. రెడ్‌క్రాస్ సొసైటి తెనాలి ప్రెసిడెంట్ ఎం.భానుమతి విద్యార్థులతో మత్తు పదార్థాలు వాడబో మని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారిని సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.వెంకటరమణ, ఎన్ఎస్ఎస్ అధికారులు కె.కల్యాణ్ చక్రవర్తి, ఐపిఎస్ఎఫ్ మెంటార్స్ వై.ఫణి, పి.భార్గవి, టి.లక్ష్మి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, బిఫార్మసీ ఫార్మ్ డి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారులను అంగన్వాడీలో చేర్చండి



విశాలాంధ్ర-పొన్నూరు: 3 సంవత్సరాల వయసు కలిగిన చిన్నారులను అంగన్వాడీలో చేర్పించాలని తద్వారా ఆటపాటలతో కూడిన విద్యతో పాటు పౌష్టికాహారం ఆరోగ్య పరీక్షలు అందిస్తారని పొన్నూరు ఐసీడీఎస్ సూపర్వైజర్ శ్యామల అన్నారు. బుధవారం వసతివాడలో జరిగిన అంగన్వాడీ బడిబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వసతివాడలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అంగన్వాడి కేంద్రాలు ప్రాధాన్యతను వివరించారు. అంగన్వాడి కార్యకర్తలు, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

నలుగురు అరెస్ట్

విశాలాంధ్ర-మేడికొండూరు: మేడికొండూరు మండల పరిధిలో అనేక గ్రామాలలో ఇటీవల కాలంలో గేదెల వరుస దొంగతనాలతో రైతుల బెంబేలు చెంది స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధిత రైతులు కలిసికట్టుగా ఏర్పడి అర్ధరాత్రి ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించి గేదెల దొంగను పట్టుకొని మేడికొండూరు పోలీసులకు అప్పగించారు. మేడికొండూరు సీఐ జయకుమార్ ఆదేశాలతో ఎస్సై వాసు గేదెల దొంగను తమదైన శైలిలో విచారించిన పోలీసులు మిగిలిన నిందితుల కోసం గాలింపు చేపట్టి ప్రధాన ముద్దాయికి సహకరించిన నలుగురు దొంగలను అరెస్ట్ చేశారు. ఆ మధ్యవర్తి తనకు తెలిసిన సమీప గ్రామాల రైతులకు ఈ గేదెలను అమ్మినట్లు మేడికొండూరు పోలీసులు తెలిపారు. బుధవారం గేదెల మధ్యవర్తి దగ్గర కొన్న రైతుల వద్ద నుండి సుమారు 8 గేదెలను మేడికొండూరు పోలీసులు రికవరీ చేసి బాధిత రైతులకు అప్పజెప్పారు. దీనితో బాధిత రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

30న 'జీ'లో ఊరు పేరు భైరవకోన

విశాలాంధ్ర-గుంటూరు : జీ తెలుగు అందిస్తున్న వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ ఊరు పేరు భైరవకోన ఈ నెల 30న సాయంత్రం 5.30 గంటలకు ప్రసారం కానుంది. ప్రధాన నటీనటుల అద్భుతమైన నటన ఆకట్టుకునే కథాంశంతో ఫాంటసీ, డ్రామాగా ప్రేక్షకులను అలరించేందుకు 'ఊరు పేరు భైరవకోన' సిద్ధమైంది. వీఐ ఆనంద్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సందీప్ కిషన్, వర్ష బొల్లమ్మ, కావ్య దాపర్ ప్రధాన పాత్రలు పోషించగా, వైవా హర్ష, వెన్నెల కిషోర్, పి.రవికుకర్ ఇతర కీలకపాత్రలు పోషించారు.

కాబోతు రామస్వామి వర్ధంతిని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పొన్నూరు : చెమటోడ్చి పని చేసే వ్యవసాయ కార్మికులకు ఉపాధి, కనీస కూలీ కోసం నిరంతరం కృషి చేసిన ఘనత కాబోతు రామస్వామికే దక్కుతుందని వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు అన్నారు. పొన్నూరులో స్థానిక ఐలాండ్ సెంటర్లో కాబోతు. రామస్వామి వర్ధంతికి సంబంధించిన కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. కాబోతూ రామస్వామి 68వ వర్ధంతి ఈ నెల 30వ తేదీన గుంటూరు కొత్తపేటలో సీపీఐ కార్యాలయంలో జరుగుతుందని, ఆ వర్ధంతికి ఎక్కువ సంఖ్యలో ప్రజలు హాజరు కావాలని పిలుపునిచ్చారు. రామస్వామిని పట్టుకునే ప్రయత్నంలో పోలీసులు ఆయన పుట్టిన దావులూరు గ్రామములో 3 పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశారు. అయినప్పటికీ రామస్వామి అజ్ఞాత జీవితం గడిపి వ్యవసాయ కార్మికుల కోసం నిరంతరం పోరాడారన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, గుర్రం కొండ సత్యానందం, పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి షేక్.గౌస్, ఆంధ్ర ప్రదేశ్ ప్రజా నాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి అరేటి రామారావు, శ్రీను, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎల్జీ వారి నూతన ఉత్పత్తి ఓఎల్ఈడీ సీ-4 టీవీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్డులో ఉన్న మట్టుపల్లి అప్లయెన్సెస్ ఎల్జీ షోరూమ్‌లో ప్రముఖ ఎలక్ట్రానిక్స్ సంస్థ ఎల్జీ ఎలక్ట్రానిక్స్ నూతన ఉత్పత్తి అయిన ఎల్జీ ఓఎల్ఈడీ సీ-4 (4 సీరిస్)ను మట్టుపల్లి అప్లయెన్సెస్ అధినేత మట్టుపల్లి సాయి బుధవారం ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో విజయవాడ బ్రాంచి మేనేజర్ పరుచూరి కిషోర్‌బాబు మాట్లాడుతూ టీవీ రంగంలోనే సరికొత్త విప్లవా త్మక మార్పులు ఎల్జీ తీసుకొచ్చిందన్నారు. వినియోగదారులకు ఈ టీవీ ఆడియో, వీడియో విభాగాలలో సరికొత్త అనుభూతి అందజేస్తు ందని తెలిపారు. ఈ టీవీ 42 నుంచి 97 అంగుళాలు వివిధ రకాల సైజుల్లో లభ్యమవుతుందని, వినియోగదారుల అవసరాలకు అనుగుణ ంగా ఒక లక్షా, 19వేలు నుంచి 20 లక్షల 49వేల తొమ్మిదివందల తొంభై తొమ్మిది రూపాయల వరకు ఉంటుందన్నారు. ఈఎంఐలతో పాటు క్రెడిట్ కార్డు వినియోగదారులకు 10శాతం క్యాష్ బ్యాక్ ఆఫర్లు కూడా లభిస్తాయన్నారు. కార్యక్రమంలో బ్రాంచి ఏరియా మేనేజర్ మెహర్‌జి, ఎల్జీ మట్టుపల్లి అప్లయెన్సెస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

CHANGE OF NAME & DOB

I, S ROSAMMA Mother of No.16117990K, Rank: L/HAV, Name: SOMAROUTHU BALAKRISHNA R/o. Door No.4-25, Peravalipalem Village, Vemuru Mandal, Bapatla District, Andhra Pradesh - 522261, have changed my name from S ROSAMMA to SOMAROUTHU ROSAMMA and also my correct date of birth is 01-01-1956 but not 01-07-1959 vide affidavit dated 26-06-2024 before the Notary. Henceforth I will be called as SOMAROUTHU ROSAMMA (01-01-1956) for all purposes.

CHANGE OF NAME & DOB

I, S VENKATESWARLU Father of No.16117990K, Rank: L/HAV, Name: SOMAROUTHU BALAKRISHNA R/o. Door No.4-25, Peravalipalem Village, Vemuru Mandal, Bapatla District, Andhra Pradesh - 522261, have changed my name from S VENKATESWARLU to SOMAROUTHU VENKATESWARLU and also my correct date of birth is 01-01-1946 but not 01-07-1953 vide affidavit dated 26-06-2024 before the Notary. Henceforth I will be called as SOMAROUTHU VENKATESWARLU (01-01-1946) for all purposes.

అగ్నిపథ్ పథకాన్ని తక్షణమే రద్దు చేయాలి

- పాత పద్ధతిలోనే ఆర్మీ రిక్రూట్‌మెంట్ కొనసాగించాలి
- ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ వలి డిమాండ్

విశాలాంధ్ర-గుంటూరు : దేశ రక్షణను పణంగా పెట్టే అగ్నిపథ్ పథకాన్ని తక్షణమే రద్దు చేసి, పాత పద్ధతిలోనే ఆర్మీ రిక్రూట్‌మెంట్ కొనసాగించాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ వలి డిమాండ్ చేశారు. ఈ మేరకు గుంటూరు శంకర్‌విలాస్ సెంటర్ నుంచి పోస్టాఫీస్ వరకు ఏఐవైఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వలి మాట్లాడుతూ దేశ రక్షణ వ్యవస్థను సైతం ప్రైవేటీకరణకు పూనుకోవడం మోదీ ప్రభుత్వానికే చెల్లిందని, కేవలం నాలుగు సంవత్సరాలు మాత్రమే ఉపయోగించుకొని తర్వాత ఇంటికి పంపి వారికి ఎటువంటి పెన్షన్, ఇతర సదుపాయాలు లేకుండా చేయడం చూస్తుంటే ఎన్‌డీఏ ప్రభుత్వానికి దేశ రక్షణ పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందన్నారు. ప్రపంచంలో ఆర్థికంగా మనం మూడవ స్థానంలో ఉన్నామని చెప్పే మోదీ ఆర్మీ వారికి ఫించన్లను కూడా ఇవ్వకుండా తప్పించుకోవడం దారుణమని అన్నారు. అంబానీ, ఆదానీలకు లక్షల కోట్లు రుణమాఫీ చేస్తున్న మోదీ సర్కార్ ఎట్టి పరిస్థితుల్లోనూ దేశ రక్షణ వ్యవస్థను ప్రైవేటు వారికి అప్పగించరాదని డిమాండ్ చేశారు. అగ్నిపథ్ పథ కం వలన దేశవ్యాప్తంగా యువత నుంచి పెద్దఎత్తున నిరసన వ్యక్తమైన బీజేపీ ప్రభు త్వం మొండిగా వ్యవహరిస్తు ందని విమర్శించారు. అదే విధంగా కేంద్రంలో ఎన్డీఏ ప్రధాన భాగస్వామ్యులైన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా అగ్నిపథ్ రద్దు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. వైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య మాట్లాడుతూ అగ్నిపథ్ పథకం ద్వారా 100 మందిని ఆర్మీలోకి తీసుకుంటే, వారిలో 25 మందిని మాత్రమే పర్మినెంట్‌గా ఆర్మీలోకి తీసుకుంటారని, మిగిలిన 75 మంది రిక్రూట్‌మెంట్ అయినా నాలుగేళ్ల తర్వాత రూ.11 లక్షలు తీసుకుని బయటికిపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా దేశ రక్షణకు ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. ఇప్పటికైనా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కుయుక్తులు మానుకొని జరగబోయే పార్లమెంట్ సమావేశాల్లో అగ్నిపథ్ పథకాన్ని రద్దు చేస్తూ జీఓ విడుదల చేయాలని, పాత పద్ధతుల్లోనే ఆర్మీ రిక్రూట్‌మెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు మస్తాన్‌రావు, ఏసుబాబు, రహ్మాన్, అల్లాభక్షు, ఇమ్రాన్, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి యస్వంత్, నాయకులు గోలి సాయి, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

నేటి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

- యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాలయ్య, గిరిబాబు

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు జీజీహెచ్‌లోని నాట్కో హాల్‌లో ఈ నెల 27వ తేది ఉదయం 10 గంటలకు జరుగనున్న ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్(ఏఐటీయూసీ) 18వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వడ్డే బాలయ్య, గిరిబాబు పిలుపునిచ్చారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైద్య రంగంపై నూతన ప్రభుత్వం దృష్టి సారించి ఆయా సమస్యలను పరిష్కరించాలని కోరారు. వైద్య రంగంలో ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో 11వ పీఆర్సీలో 23 శాతం ఇచ్చారని, సీపీఎస్ రద్దు హామీ అమలు చేయలేదని, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామన్న హామీ నెరవేరలేదన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీసం వేతనం అమలు జరుపలేదని చెప్పారు. సరెండర్ లీవ్ వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. శానిటేషన్ వర్కర్లకు ఇస్తామన్న వేతనం రూ.16 వేలకు బదులు రూ.10 వేలు ఇస్తున్నారని, వారికి పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయడం లేదని వెల్లడించారు. ఈ సభలకు ముఖ్యఅతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి హాజరుకానున్నట్లు వివరించారు. వక్తలుగా జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వై.కిరణ్ కుమార్, జీఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ టీటీకే రెడ్డి, ఏఐటీయూసీ గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు జంగాల అజయ్‌కుమార్, కోట మాల్యాద్రి, ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు, నగర అధ్యక్షులు రావుల అంజిబాబు పాల్గొననున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం యూనియన్ రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక ఉంటుందని చెప్పారు.

డయేరియా బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో డయేరియా బారిన పడిన బాధితులను గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్‌తో కలిసి బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా నసీర్ అహ్మద్ డయేరియా బాధితుల ఆరోగ్య పరిస్థితిని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నసీర్ అహ్మద్ డయేరియా బాధితులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన డయేరియా బాధితులను ప్రత్యేక వార్డులో చేర్పించి వైద్య సేవలను అందిస్తున్నట్లు సూపరింటెండెంట్ నసీర్‌కు తెలిపారు. డయేరియా బాధితుల ఆరోగ్య స్థితి స్టేబుల్‌గానే ఉందని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. మాచర్ల, చుట్టూ ప్రాంతాలతో పాటు నగర పరిధిలో ఉన్న వారంతా పాయిజన్ ఫుడ్ తీసుకోవడం వల్ల అస్వస్థతకు గురయ్యారని డాక్టర్ కిరణ్ కుమార్ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్‌కు వివరించారు. కొంతమంది కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వారిని ఐసీయూలో చేర్పించి వైద్యం అందిస్తున్నామని, ఇంతవరకు ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదన్నారు. సీజనల్ వ్యాధులు ఉండటం వల్ల.. సక్రమైన ఫుడ్ తీసుకోలేక పోవడం వల్ల కొంతమంది అనారోగ్యానికి గురవుతున్నారని ఆయన అన్నారు. గతంలో ఒకే ప్రాంతం నుంచి కాకుండా వివిధ ప్రాంతాల నుంచి రావడం వల్ల ఆరోగ్య సమస్యలు తలేత్తున్నాయని, ఆసుపత్రికి వచ్చిన బాధితులకు అండగా ఉంటూ వైద్య సేవలు కల్పిస్తామని చెప్పారు.

కేఎల్‌యూలో ముగిసిన ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్

విశాలాంధ్ర-తాడేపల్లి: ఇబిఎస్ బి 2లో భాగంగా కెఎల్ యూనివర్సిటీలో ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ కార్యక్రమాలు బుధవారం నాడు ఘనంగా ముగిశాయి. ఈ నెల 15 నుంచి 26 వరకు జరుగిన ఈ కార్యక్రమానికి గుంటూరు, విశాఖ పట్నం, కాకినాడ, కర్నూలు, తిరుపతి గ్రూపులు, రాజస్థాన్ డైరెక్టరేట్‌లోని జోధ్‌పూర్, ఉదయ్‌పూర్ గ్రూపులకు చెందిన క్యాడెట్‌లతో పాటు ఏపీ, తెలంగాణ ఎన్‌సీసీ డైరెక్టరేట్‌ల నుండి మొత్తం 600 మంది క్యాడెట్‌లు హాజరయ్యారు. ఈ శిబిరాన్ని ఏపీ, తెలంగాణా ఎన్‌సీసీ డైరెక్టరేట్ లకు చెందిన గుంటూరు గ్రూప్ నిర్వహించింది. సుమారు 12 రోజుల పాటు కృష్ణా గుంటూరు జిల్లాల్లో ఉన్న చారిత్రక ప్రదేశాలను ఎన్‌సీసీ క్యాడెట్లకు ఎన్‌సీసీ అధికారులు సందర్శన చేయిం చారని క్యాంప్ కమాండెంట్ కల్నల్ ఎస్ఎం చంద్రశేఖర్ తెలిపారు. క్యాడెట్‌ల మధ్య స్నేహం, సాంస్కృతిక బదలాయింపు పెంపొందించడానికి రూపొందించిన అనేక కార్యకలా పాలను ఈ శిబిరం ప్రదర్శించిందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ ఎస్వి ఎస్ సుదర్శన్, వర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి పార్థసారథి వర్మ, ప్రొ.వైస్ చాన్స్‌లర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్, రిజిస్ట్రార్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగ డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్, కెఎల్‌యు ఎన్‌సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ పావని పాల్గొన్నారు.

టెక్నాలజీ బెడ్‌ను ఆవిష్కరించిన మదన్‌మోహన్ శెట్టి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ రిటైర్డ్ అసిస్టెంట్ మేనేజర్ ఎం.ఆనందరావు పేదల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని సరికొత్త తరహా టెక్నాలజీతో తయారు చేసిన బెడ్‌ను తాను ప్రారంబించడం చాలా సంతోషంగా ఉందని పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మదన్ మోహన్ శెట్టి అన్నారు. ఈ మేరకు బుధవారం నాయుడుపేట 5వ లైనులో ఉన్న కార్యాలయంలో బెడ్‌కు సంబంధించి డెమో కార్యక్రమం చేపట్టారు. బెడ్‌కు సంబంధించిన వివరాలు ఆనందరావు మీడియా ముఖంగా వివరించారు. అనంతరం మదన్‌మోహన్ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగి ఆనందరావు కనుగొనిన బెడ్ అద్భుతమైందని, దీనిని ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాపారస్తులు, ఆర్మీ పోలీసులు, హాస్పిటల్స్‌లోని పేషంట్లు, లారీ డ్రైవర్లకు ఈ బెడ్ ఉపయుక్తంగా ఉంటుందని, నట్లు, బోల్టులు ఉపయోగించని ఈ బెడ్ ధర కేవలం రూ.2వేలు మాత్రమేనన్నారు. దీనిని స్వతహాగా అసంబుల్డ్, డిసంబుల్డ్ చేసుకోవచ్చని, హాస్పిటల్స్‌లో బెడ్లు ఖాళీ లేని సమయంలో ఈ తరహా బెడ్లు ఎటువంటి ఆటంకం లేకుండా ఉపయోగించుకుని, ఆ తరువాత ఇంటికి తీసుకెళ్ళవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో అటర్నీ అడ్వకేట్ సుధీర్, ఓక్స్ ఫ్యాంటమ్ మేనేజింగ్ డైరెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I MURUGESWARI S w/o JC - 441797M Sub SENTHIL KUMAR M presently serving 25(A)BN NCC Guntur. That my husband service Records my name MURUGESWARI S may be corrected as my name MURUGESWARI S and it may be entered in my husband service documents accordingly.

కళాశాల అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర-పెదనందిపాడు: స్థానిక పిఎఎస్ కళాశాల అభివృద్ధికి తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ పచ్చల రమేష్ లక్ష రూపాయలు విరాళాన్ని బుధవారం అందించారు. అమెరికాలోని కాలిఫోర్నియాలో నివసిస్తున్న రమేష్ ని అమెరికా పర్యటనలో ఉన్నకళాశాల పాలకవర్గ అధ్యక్షులు విశ్రాంత ఏఎస్పి కాళహస్తి సత్యనారాయణకి విరాళాన్ని అందజేశారు. సత్యనారాయణ తన అమెరికా పర్యటనలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తన స్నేహితులను, కళాశాల పూర్వ విద్యార్థులను కలిసి కళాశాల అభివృద్ధికి వారి సహకారాన్ని కోరుతున్నారు.

కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-గుంటూరు : ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సమర్ధ వంతంగా అమలు చేస్తూ ప్రజాప్రతి నిధులు, అధికారుల సహకారంతో జిల్లాను ప్రగతిపథంలో నడిపించేం దుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. బుధవారం కలెక్ట రేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో నూతన జిల్లా కలెక్టర్‌గా ఎస్.నాగ లక్ష్మి అధికార బాధ్యతలు స్వీకరించారు. తొలుత జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మికి వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి నుంచి పదవీ బాధ్యతలు స్వీకరించారు. వేద పండింతులు, కుటుంబసభ్యులు ఆశీర్వాదాలు అందించారు. కలెక్టర్ నాగలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్‌గా పనిచేసేందుకు అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వంకు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలుపు తున్నామన్నారు. గతంలో నగరపాలక సంస్థ కమిషనర్‌గా పనిచేసిన జిల్లాకు మరల కలెక్టర్‌గా రావటం చాలా ఆనందంగా ఉందన్నారు. బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ఎస్.నాగలక్ష్మికి జిల్లా ఎస్పీ తుషార్ డూడి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, జిల్లా రెవెన్యూ డివిజన్ అధికారి పెద్దిరోజా, జిల్లా అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

తాగునీటి శ్యాంపిల్స్ సేకరించాలి

- నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో త్రాగునీటి సరఫరా జరిగే సమయాల్లో శ్యాంపిల్స్ విరివిగా తీయాలని, ఎక్కడైనా కలుషిత నీటి సరఫరాని గుర్తిస్తే తక్షణం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నసీర్ అహ్మద్, ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి త్రాగునీటి సరఫరా, డ్రైన్లలో ఉన్న పైప్ లైన్ల షిఫ్టింగ్‌పై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో వార్డ్ సచివాలయం వారిగా ప్రతి ఎమినిటీ కార్యదర్శి తప్పనిసరిగా త్రాగునీటి సరఫరా సమయంలో శ్యాంపిల్స్ సేకరించా లని ఆదేశించారు. ఏఈలు తమ పరిధిలోని వాటర్ శ్యాంపిల్స్‌లో ఎక్కడైనా ఫిర్యాదు వస్తే వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి కాలుష్యంపై అందే ఫిర్యాదులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. ఎమ్మెల్యే మహ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశా లలో నగర ప్రజలు కొందరు డయేరియా లక్షణాలతో చికిత్స పొందుతున్నారని, గుంటూరు నగరంలో గతంలో జరిగిన డయేరియా ఘటనలను దృష్టిలో ఉంచుకొని, అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. డ్రైన్లు ఎక్కడైనా స్టాగ్నే షన్ అయితే వెంటనే కచ్చా డ్రైన్‌లు ఏర్పాటు చేసి మురుగు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఎస్ఈ శ్యాంసుందర్, సీఎంఓ హెచ్ డాక్టర్ ఆశా, ఎంహెచ్ఓ (ఎఫ్ఏసీ) మధుసూదన్, కోటేశ్వరరావు, కొండా రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో రోటరీ సేవలు కొనసాగిస్తాం: వడ్లమాని రవి

విశాలాంధ్ర-పెదనందిపాడు: పాఠశాలల్లో రోటరీ సేవలు కొనసాగిస్తామని రోటరీ క్లబ్ 3150 మాజీ గవర్నర్ డాక్టర్ వడ్లమాని రవి అన్నారు. మండల పరిధిలోని అన్నపర్రు గ్రామంలో కేఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట, రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం, రోటరీ క్లబ్ ఆఫ్ వే నెస్ బొరొ వారి సహకారంతో రోటరీ హ్యాపీ స్కూల్స్ ప్రాజెక్టులో భాగంగా సుమారు 12 లక్షలతో నిర్మించిన హ్యాండ్ వాష్, టాయిలెట్స్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యుడు జి.హజరయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ 1905 వ సంవత్సరంలో పాల్ హారిస్ నలుగురితో మొదలుపెట్టిన రోటరీ క్లబ్ ఇప్పుడు 14 లక్షల మంది సభ్యులతో 200 దేశాలలో ఎనిమిది అధికారిక భాషలలో కొనసాగుతుందన్నారు. అన్నపర్రు పాఠశాలలో టాయిలెట్స్, హ్యాండ్ వాష్ బ్లాకులను నిర్మించడానికి గ్రామవాసి, చిలకలూరిపేట రోటరీ క్లబ్ సభ్యుడు పరాంకుశం శ్రీనివాసరావు చేసిన కృషిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. రాబోవు కాలంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని మహిళల అందరికీ సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ ఉచితంగా అందించడానికి ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో చిలకలూరిపేటలోని అమ్మడెంటల్ క్లినిక్ అధినేత డాక్టర్ కృష్ణమోహన్ విద్యార్థులకు సమతుల్య ఆహారం, దంత సంరక్షణపై అవగాహన కల్పించారు. రోటరీ క్లబ్ 3150 మాజీ గవర్నర్లు జాస్తి రంగారావు, అన్నె రత్నప్రభాకర్, చిలకలూరిపేట రోటరీ క్లబ్ అధ్యక్షుడు కాపు వెంకట్రావు, పండరీపురం రోటరీ క్లబ్ అధ్యక్షుడు లింగయ్య చౌదరి, విద్యా కమిటీ చైర్మన్ బి మరియమ్మ, కాకుమాను జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానో పాధ్యాయుడు బి సత్యం, రోటరీ క్లబ్ సభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొన్న ప్రముఖులను గ్రామస్తులు, ఉపాధ్యాయులు సన్మానించారు. రోటరీ **సభ్యుల వితరణ:** ప్రధానోపాధ్యాయుడు హజరయ్య కోరిక మేరకు పెదనందిపాడు రోటరీ క్లబ్ సభ్యుడు సాంబశివరావు పాఠశాలలో సైకిల్ స్టాండ్ నిర్మాణానికి రూ.15వేలు ఆర్థిక సాయం ప్రకటించారు. అలానే విద్యార్థులకు 100 భోజనం ప్లేట్లను చిలకలూరిపేట రోటరీ క్లబ్ అధ్యక్షుడు కాపు వెంకట్రావు అందిస్తామన్నారు. పెదనందిపాడు రోటరీ క్లబ్ అధ్యక్షుడు యన్నం కోదండరామిరెడ్డి విద్యలో రాణిస్తున్న విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను ప్రకటించారు.

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన బీజేపీ నేతలు

విశాలాంధ్ర-గుంటూరు : ఆరోగ్య కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖా మంత్రి వై.సత్యకుమార్ యాదవ్‌ను రాష్ట్ర సచివాలయంలో బీజేపీ నేతలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వైద్యం అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని, సామాన్యులకు ఉచిత వైద్యం అందించే ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు కొరత లేకుండా అధికారులు దృష్టి సారించాలని, అన్ని ప్రాంతాలలో ఆయుష్ వైద్యం వినియోగించుకుని వ్యాధులను ముందుగానే కట్టడి చేసే విధానాలను ప్రొత్సహించాలని వారు కోరారు. మంత్రిని కలిసిన వారిలో బీజేపీ రాష్ట్ర పబ్లిసిటీ అండ్ లిటరేచర్ కన్వీనర్ పాలపాటి రవికుమార్, జాతీయ నేచురోపతి సభ్యురాలు బొల్లాప్రగడ శ్రీదేవి ఉన్నారు.

నూతన కలెక్టర్ నాగలక్ష్మీని శుభాకాంక్షలు తెలిపిన ఏపీ జీఈఎ నాయకులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ) గుంటూరు జిల్లా నాయకులు నూతనంగా విధుల్లో చేరిన కలెక్టర్ నాగలక్ష్మీని బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఆమెకు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం 2024 సాధారణ ఎన్నికల్లో పని చేసిన ఉద్యోగులకు రెన్యూమరేషన్ చెల్లించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఏపీ జీఈఎ జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా మాట్లాడుతూ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లందరికీ నగదు రహిత వైద్యం అంద జేసే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో వైద్య సేవలు అందించే విధంగా కృషి చేయాలన్నారు. కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియ జేసిన వారిలో సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కరీముల్లా షాఖా దరి, జిల్లా కోశాధికారి పోతురాజు, కార్యదర్శి పెదరత్తయ్య, ప్రధాన కార్యదర్శి సుమిత్రదేవి, సహ అధ్యక్షురాలు హేమలత, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సీఎం ముఖ్య కార్యదర్శి ముద్దాడను మర్యాదపూర్వకంగా కలిసిన రజాక్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య కార్యదర్శిగా నియమితులైన ముద్దాడ రవిచంద్రను ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ సచివాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అబ్దుల్ రజాక్ రాష్ట్రంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలపై వినతిపత్రం అందజేశారు. సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి 90 రోజుల గడువుతో ప్రత్యేక కమిటీ నియమించాలని రవిచంద్రను కోరారు. సంఘ కృష్ణాజిల్లా అధ్యక్షుడు గోపీచంద్, గుంటూరు జిల్లా అధ్యక్షుడు తాత వెంకటసాయి, మణికంఠ పాల్గొన్నారు.

కాలువ మరమ్మతు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర-పొన్నూరు: పొన్నూరు మండలం ములుకుదురు గ్రామం శివారు చుండూరు పల్లి చెక్ పోస్ట్ వద్ద భద్రయ్య కాలువ మరమ్మత్తుల పనులకు బుధ వారం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రారంభించారు. కాలువ పనులు ప్రారంభించి పంట మీరు, పొలాల మురుగునీరు పారుదల సక్రమంగా జరిగేం దుకు చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను సూచించారు.

జిల్లా జడ్జిని కలిసిన కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు : జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి బుధవారం సాయంత్రం జిల్లా కోర్టు ఆవరణలోని జిల్లా జడ్జి ఛాంబర్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవీఎస్‌బీజీ పార్థసారథిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

సీఐగా వినోద్‌కుమార్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా వినోద్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో మంగళగిరి పట్టణ, రూరల్ పోలీసు స్టేషన్లతో పాటు తాడేపల్లి పోలీసు స్టేషన్లో ఎస్ఐగా భాధ్యతలు నిర్వర్తించి తమదైన శైలిలో ప్రజలతో పాటు ఉన్నత అధికారుల మన్ననలు పొందిన వినోద్ కుమార్ ఇటీవల సీఐగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. బాధ్యతలు స్వీకరించిన సీఐకు స్టేషన్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

కౌలు రైతులకు ప్రభుత్వ రాయతీలపై అవగాహన

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ప్రభుత్వం అందించే వ్యవ సాయ రాయితీలపై కౌలు దారు రైతులు అవగాహన పెంచుకోవాలని తహశీల్దార్ రాఘవేంద్రరావు అన్నారు. మండలంలో ఆయా గ్రామాల్లో వ్యవసాయం చేస్తున్న సాగు చేసే కౌలుదారు రైతులకు బుధ వారం తహశీల్దార్ కార్యాలయంలో మండల వ్యవసాయాధికారి జె.వాసంతి సారధ్యంలో అవగాహన సదస్సు జరి గింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న తహశీల్దార్ మాట్లాడుతూ సాగు చేసే ప్రతి కౌలుదారు రైతులు కౌలు రైతు సర్టిఫికెట్ పొందాలన్నారు. గ్రామాల్లో భూమిలేని సాగు చేసే ప్రతి రైతుకు కౌలు దారు కార్డులు రెవిన్యూ శాఖల ద్వారా అందించ నున్నట్లు చెప్పారు. పంట భీమా, ప్రకృతి వైపరీత్యాలకు పంట నష్ట పరిహారం, ఎరువులు, పురుగు మందులు, యంత్ర సామాగ్రి వంటి రాయితీలు పొంద వచ్చని తహశీల్దార్ వివరించారు. డిప్యూటీ తహశీల్దార్ రాజా రమేష్, సీనియర్ అసిస్టెంట్ రెహమాన్, వ్యవసాయ విస్తరణ అధికారి షేక్. సుభానీ, వ్యవసాయ సహాయకులు తదితరులు సదస్సులో పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన SUBHAM HOUSING DEVELOPMENT FINANCE CO., LTD., వారి సూచనలమేరకు యావన్మందికీ తెలియ జేయునదేమనగా, నాక్లయింటు వద్దకు గుంటూరుజిల్లా, చేబ్రోలు(మం), కొత్త రెడ్డిపాలెం గ్రామ కాపురస్తుడు అన్నాబత్తుని శ్యామ్ సుందర్ గారి కుమారుడు సాయి స్వరూప్ గారు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని దీ.04-05-2024న దఖలు దస్తావేజు నెం.4236/2024 యస్.ఆర్.ఓ. చేబ్రోలుగా దఖలు పొంది సర్వ హక్కులతో అనుభవించుచున్న ఆస్తిపై ఋణంకొరకు నాక్లయింటును సంప్రదించియున్నారు. సదరు ఆస్తికి చెందిన ఒరిజినల్ లింకు విక్రయ దస్తావేజు నెం. 2129/2001 యస్.ఆర్.ఓ.చేబ్రోలు గల దస్తావేజు పోయినదని, దొరికిన వారు తెచ్చి ఇవ్వగలరని తెలియజేయుచూ నాక్లయింటును ఋణముకొరకు సంప్రదించియున్నందున దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, సెక్యూరిటీలు, హక్కులు, వగైరాలు ఉన్నచో 7రోజుల లోపు వ్రాతపూర్వ కంగా ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయవలెనని గడువు లోపల ఎటువంటి క్లయిములు తెలియజేయనిచో నిష్పేచి ఆస్తిగా భావించి లోను మంజూరుచేయబడును మరియు గడువు అనంతరము వచ్చు ఆక్షేపణలు, వగైరాలు నాక్లయింటు హక్కులను బైండు చేయబడవు.

షెడ్యూలు: గుంటూరు డి॥, చేబ్రోలు సబ్.డి॥, చేబ్రోలు గ్రామ పంచాయితీ లోని, పాతరెడ్డిపాలెం శివారు, కొత్తరెడ్డిపాలెం గ్రామం తాలూకు డి.నెం.446/7రు యు.1-65సెంట్లు మింజుమలె బ్లాకు నెం.8,పాత డోర్.నెం.8-52రు, ప్రస్తుత చేబ్రోలు గ్రామ పంచాయితీ వారు మంజూరుచేసిన యింటి పన్ను దాఖలా అసెస్‌మెంటు నెం.1265రు కలిగి డోర్.నెం.19-65రు గల ఆర్.సి.సి. దాబాకు, స్థలంకు **హద్దులు. తూర్పు:** ముక్కాల సుబ్బారెడ్డి వగైరాల గోడహద్దు.105లిం., **దక్షిణం:** షేక్ మస్తాన్ వలి వగైరాల స్థలంహద్దు.50.లిం., **పడమర:** పసలా బాల స్వామి గారి స్థలం హద్దు,92.లిం.,ఉత్తరం:10లిం. వెడల్పుగల పంచా యితీ బజారు హద్దు,50లిం.ఈ హద్దుల మధ్య చ.లిం.4925 లకు సరియగు చ.గ.239ల స్థలం యిందలి ఆర్.సి.సి. దాబా, దీనికి సంబంధించిన యావద్విశిష్టములతో సహా.

M/s.Kotamraju Law Associates,
D.No.87-142/1, Sambasiva Nagar, Lalpuram Road, Chuttugunta, Guntur. Cell: 9490343123

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

ఇంటింటికి మంచినీటి కుళాయి ఏర్పాటు చేస్తాం: ఎమ్మెల్యే జూలకంటి

విశాలాంధ్ర-మాచర్ల : పట్టణంలోని అన్ని వార్డులతో పాటు శివారు కాలనీలలో కూడా ఇంటింటికి వాటర్ కొళాయిలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే జేబీఆర్ విలేకరులతో మాట్లాడుతూ మాచర్ల పట్టణానికి కూతవేటు దూరంలో నాగార్జునసాగర్ కుడి కాలువతో పాటు బుగ్గవాగు రిజర్వాయర్ అందు బాటులో ఉందని, కానీ మంచినీటి కోసం పట్టణవాసులు ఎన్నో సంవత్సరాల నుండి అల్లాడుతున్నారన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే అదిగో ఇదిగో కాలయా పన చేశారని, పట్టణంలోని కొన్ని వార్డులలో నేటికీ వాడుకునే నీటిని కూడా కొనుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికే పట్టణంలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్న వార్డులను గుర్తించామన్నారు. విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి మంచినీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారానికి కృషి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు

విశాలాంధ్ర-నరసరావుపేట : పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణి కులకు ఆర్టీసీ ద్వారా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదల వాడ అరవింద్‌బాబు అన్నారు. నరసరావుపేట ఆర్టీసీ డిపోకు నూతనంగా కేటాయి ంచిన సూపర్ డీలక్స్, అల్ట్రా డీలక్స్ బస్సులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఆర్టీసీది బలోపేతం చేసి ప్రయాణికు లకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. నరసరావుపేట డిపో నుండి హైదరాబాద్, చెన్నైలకు ఏసీ బస్సులు, సూపర్ డీలక్స్ బస్సులను ప్రారంభిస్తా మన్నారు. ఆర్టీసీ డిపోలో ప్రయాణికులకు పారిశుద్ధ్యం, మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిపో మేనేజర్ వీరస్వామికి సూచించారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కారంపూడిలో 9 డయేరియా కేసులు

విశాలాంధ్ర-కారంపూడి: పట్టణంలోని వడ్డెర కాలనీలో 9 డయేరియా కేసులు బుధవారం వెలుగు చూశాయి. వర్షాకాలం రావడంతో మంచినీరు కలుషితమ వ్వడం వలన ఈ డయే రియా వ్యాప్తి చెందింది. డయేరియా వ్యాధిగ్రస్తు లలో 3గురు చిన్నపిల్లలు ఉన్నారు. వీరంతా నర్సరావుపేట, గుంటూరు, కారంపూడి ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. సీజనల్ వ్యాధిగా చెప్పుకునే డయేరియాను అరికట్టడంలో వైద్యశాఖ సిబ్బంది నిర్లక్ష్యం స్పష్టంగా కనపడుతుంది. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందు ప్రజలకు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించేందుకు ప్రత్యేకంగా సిబ్బంది ఉంటారు. అలాకాకుండా వ్యాధులు వ్యాప్తి చెంది ప్రజలు యిబ్బందులకు గురి అయిన తరువాత ఆయా ఏరియాలలో ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం వైద్యులకు పరిపాటిగా మారింది.

అనారోగ్యంతో గ్రామ వీఆర్ఏ మృతి

విశాలాంధ్ర-దుర్గి: మండల పరిధిలోని కోలగుట్ల గ్రామ నౌకర్ సంబరౌతు నారాయణ అనారోగ్యంతో బుధ వారం మృతి చెందాడు. మృతి సమాచారం అందుకున్న సహచర నౌకర్లు, వీఆర్వోలు, కార్యాలయ అధికారులు వెళ్ళి నారాయణ పార్థీవదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుని భార్య పార్వతమ్మకు మట్టి ఖర్చుల నిమిత్తం రూ.15,000ల నగదును తహశీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నిర్మల అందజేశారు. ఈ కార్యక్రమంలో విఆర్వోలు రత్న ప్రకాష్, కిరణ్, నౌకర్లు మస్తాన్‌వలి, చంద్రయ్య, కృపదానం పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలి

విశాలాంధ్ర-తెనాలి : శ్యామ్ జెన్ ఫౌండేషన్, తెనాలి ఆధ్వర్యంలో బుధవారం తెనాలి, యడ్లలింగయ్య కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో మొక్కల పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రకృతి వైపరీత్యాలకు చెట్లు లేకపోవడమే కారణమని ఫౌండేషన్ అధ్యక్షులు అలెగ్జాండర్ చెప్పారు. ప్రతి ఒక్కరూ విధిగా తమవంతుగా మొక్కలు నాటాలని పిల్లల దగ్గర నుండి అందరికి మొక్కలు నాటడం వలన ప్రయోజనాలను తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. నేటి పాఠశాలలో ఉన్న బాలలు తమ ఇళ్ళ దగ్గర, పరిసర ప్రాంతాలలో ప్రజలకు చెట్ల యొక్క ప్రయోజనం గురించి తెలియ జేయాలని చెప్పారు. ఒక చెట్టును కొట్టిన పక్షంలో పది మొక్కలు నాటాలని, ప్రతి ఒక్కరూ ఆచరణలో చూపాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో వివిధ యూనివర్సిటీల నుండి విద్యార్థులు వాలంటీర్లుగా పాల్గొని చెట్లపై అవగాహన సదస్సులో పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారని చెప్పారు. కర్యాక్రమంలో కావ్య, సుఖదీప్ కౌర్, బాషా, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులు ఐక్యంగా ఉండాలి

– మున్సిపల్ వర్కర్స్ నూతన కార్యవర్గ ఎంపిక

విశాలాంధ్ర-చిలకలూరిపేట : మున్సిపల్ కార్మికులు సమైక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించు కోవాలని సీపీఐ ఇన్‌ఛార్జ్ ఏరియా కార్యదర్శి నాగభైరు రామ సుబ్బాయమ్మ పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్, చిలకలూరిపేటశాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షుడిగా వేల్పుల అంజియ్య, సభ్యులుగా వాడపల్లి దేవసహాయం, యాకసిరి నారాయణ, ఆవుల పోతురాజు, వేముల శివయ్య, బెల్లంకొండ గంగాధర్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుబ్బాయమ్మ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలను సానుభూతితో అర్ధం చేసుకొని వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. పర్మినెంట్ పారిశుద్ధ ఇంజనీరింగ్ కార్మికుల జీపీఎఫ్ ఖాతాలు సాంకేతిక సమస్యలు అంటూ ప్రభుత్వం వాయిదాలు వేయకుండా సత్వరం చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కర్లు విధులలో మరణిస్తే రూ.30 లక్షలు, ప్రమాదం జరిగితే రూ.10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గతం నుంచి తాము ఎన్నో పోరాటాలు చేశామని, పని ముట్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, కనీసం మరమత్తుకు గురైన పుష్‌కాట్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని పలుమార్లు కోరినా ఫలితం లేదన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు పేలూరు రామారావు, దాసరి వరహాలు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, ఏపీ మహిళా సంఘం ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, నాయకులు చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

శిక్షణా తరగతులు జయప్రదం చేయండి

– కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-చిలకలూరిపేట : విద్యార్థులకు చదువుతో పాటు రాజకీయాల పైన..ప్రశ్నించే తత్వాన్ని విద్యార్థి దశలోనే నేర్చుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల నాసర్ జీ చెప్పారు. సీపీఐ కార్యాలయంలో బుధవారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. నాసర్ జీ మాట్లా డుతూ కాకినాడలో జులై 8, 9, 10 తేదీ లలో జరుగు తున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. కేవలం చదివే కాకుండా ఈ సమాజానికి ఉపయోగపడే విధంగా ఈ సమాజంలో విద్యావ్యవస్థలో జరుగుతున్నటువంటి అవినీతిని వెలికి తీయడానికి, అవినీతి అక్రమాలపైన పోరాటాలు చేయడానికి ఈ శిక్షణా తరగతులలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, దేశంలో, రాష్ట్రంలో విద్యా రంగంలో వస్తున్న మార్పులపై సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులపై విద్యార్థులలో చైతన్యం నింపడానికి విద్యార్థుల శిక్షణా తరగతులు ఉపయోగపడతాయని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల దృష్టిని ఆలోచించి తక్షణమే నీట్ పరీక్షను రద్దు చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రతి పక్షంలో ఉన్నప్పుడు టీడీపీ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలను ప్రస్తుతం అధికారంలోకి రావడంతో విద్యా ర్థుల హామీలు నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశా లలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ ఏఐఎస్ఎఫ్ కార్య దర్శి మేకపోతుల నాగేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ నాయకులు అన్నం శ్రీనివాస్, పాతపట్నం గోపి, మేకపోతుల మధు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారుల అక్రమాలపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు

విశాలాంధ్ర-వినుకొండ : రీ సర్వేలో ఒకరి భూములు మరొకరికి ఎక్కించి, కోర్టు వివాదాల్లో ఉన్న భూములు ఆన్‌లైన్ చేసిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే జీవీకి బుధవారం మెమోరాండం అందజేశారు. వినుకొండ మండలం బ్రాహ్మణపల్లి రెవిన్యూ గ్రామంలో రీసర్వె సందర్భంలో రెవిన్యూ యంత్రాం గం పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి భూమి గల రైతులకు అన్యాయం చేశారని బ్రాహ్మణపల్లి రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 256-బి1లో 45సెంట్ల గాను 40సెంట్లు ఆన్‌లైన్‌లో ఎక్కించారు. 256-ఎ1లో 1.50 సెంట్ల గాను అదనంగా 8 సెంట్లు ఎక్కించారు. ఈ భూమి ప్రస్తుతం వినుకొండ కోర్టులో (దావా నెంబర్ 171/ 2011) ఉన్న రెవిన్యూ అధికారులు పెద్దఎత్తున అవినీతికి పాల్పడి కోర్టు వివాదాల్లో ఉన్న భూమిని కూడా ఆన్‌లైన్ చేశారు. సర్వే నెంబర్ 256-బి2, బి1లో 2 ఎకరాలకు గాను 4 సెంట్లు తగ్గించారు. సర్వే నెంబర్ 220-1-2లలో 2.40 సెంట్లకు గాను 20 సెంట్లు తగ్గించారు. సర్వే నెంబర్ 48/2ఎ-12లో 1.74 గాను 85 సెంట్లు మాత్రమే ఆన్‌లైన్ చేశారు. బాధితులకు న్యాయం చేసి అక్రమాలకు పాల్పడ్డ రెవిన్యూ అధికారుల పై చట్టపర మైన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే జీవీని ప్రజా సంఘాల నాయకులు కోరారు. ఈ కార్యక్ర మంలో పీడీఎమ్ రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరావు, పీడీఎమ్ జిల్లా అధ్యక్షులు షేక్ మస్తాన్‌వలి, రజక సంఘం అధ్య క్షులు సురభి వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం అధ్యక్షులు వి. కోటా నాయక్ పాల్గొన్నారు.

తాగునీటి చెరువులు నింపాలి

▲ శాశ్వత త్రాగునీటి పథకం చేపడతాం
▲ సింగర చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే జీవీ
▲ ఫిల్టర్ బెడ్లు, లీకేజీ మరమ్మత్తులు చేసి శుద్ధి త్రాగునీరు అందిస్తాం

విశాలాంధ్ర-వినుకొండ : పల్నాడు జిల్లాలోని త్రాగునీటి చెరువులను సాగర్ జలాలతో నింపేం దుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. వినుకొండ పట్టణానికి త్రాగునీరు సరఫరా చేసే సింగర చెరువును బుధవారం ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెరువులో నీటిమట్టం తగ్గుతు ందని, చెరువులో ఉన్న నీరు నెల రోజులు వస్తాయని, సాగర్ కుడి కాలువ ద్వారా త్రాగునీరు విడుదల చేసి చెరువులు నింపేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో మాట్లాడటం జరిగిందన్నారు. కృష్ణ రివర్ బోర్డుతో మాట్లాడి త్వరలో చెరువులకు తాగునీరు సరఫరా చేయిస్తామని మంత్రి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఫిల్టర్ బెడ్లు శుభ్రంగా లేకపోవడం, లీకేజీ ఉండటం వలన కలుషిత నీరు సరఫరా జరుగుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. టీడీపీ హయాంలో పట్టణానికి శాశ్వత త్రాగునీటి పరిష్కారానికి 161 కోట్లు నిధులను కేంద్రం నుండి తీసుకొస్తే ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేద న్నారు. 70 శాతం కేంద్రం నిధులు ఇస్తే 30% రాష్ట్ర వాటా చెల్లిస్తే శాశ్వతంగా తాగు నీటి సమస్య పరిష్కారం అయ్యేదని, నాడు ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేసిన నిర్వాకం వలన రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల కోట్లు తాగునీటి పథకం నిధులు నిలిచిపోయా యన్నారు. తిరిగి ప్రజలు మాకు అవకాశం ఇచ్చారని, మూడేళ్లలో వినుకొండ పట్టణానికి శాశ్వత తాగునీటి పథకాన్ని పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, 32వ వార్డు కౌన్సి లర్ వాసిరెడ్డి లింగమూర్తి, మున్సిపల్ కమిషనర్ టి. కృష్ణవేణి, డి ఈ వెంకయ్య, అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పిల్లలు పనిలో కాదు... బడిలో ఉండాలి

– ప్రధానోపాధ్యాయుని షేక్ ఫాహిం

విశాలాంధ్ర-నకరికల్లు : 'నేను బడికి పోతా' కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చేజర్ల ఎస్‌వీఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని షేక్ ఫాహిం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచడానికి ప్రభుత్వం విద్యాప్రవేశం అనే ప్రత్యేక కార్యక్రమంను నిర్వహిస్తుందని తెలిపారు. నేను బడికి పోతా కార్యక్రమం ద్వారా గ్రామంలో బడి బయట ఉన్న పిల్లలను గుర్తించడం, వారిని బడిలో చేర్పించడం, వారికి విద్యా కిట్లను పంపిణీ చేయడం, సామర్థ్యాలు మదింపు చేయడం, వయసుకు తగిన తరగతిలో నమోదు చేయడం, బడి బయట పిల్లలు లేని గ్రామంగా ప్రకటించడం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం తల్లికి వందనం ద్వారా నగదు పంపిణీ చేస్తున్నదని, అదేవిధంగా విద్యార్థి కిట్స్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న స్టూడెంట్ కిట్స్‌లను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు చక్కగా చదువుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. గణిత ఉపాధ్యాయులు గేరా మోహనరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనేక వసతులు, సౌకర్యాలు ఉన్నాయని, సుశిక్షితులైన ఉపాధ్యాయులచే గుణాత్మక విద్యను అందించుట జరుగుతుందని, తల్లిదండ్రులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పఠాన్ మాలిక, చెరుకూరి వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్ వలి, ఏసీహెచ్ వెంకట్రావు, బత్తుల సుందరరావు, షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నేతలను అరెస్ట్ చేయాలి : ఆళ్ళ హరి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పట్టిచెరుకూరు మండలం ఎస్సీ కాలనీలో టీడీపీ శ్రేణులుపై దాడి చేసిన వైసీపీ నేతలను తక్షణమే అరెస్ట్ చేయాలని జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి డిమాండ్ చేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గం పట్టిచెరుకూరు మండలం ఎస్సీ కాలనీలో టీడీపీ శ్రేణులపై వైసీపీ నేతలు మూకుమ్మడిగా దాడులు చేయడంపై ఆయన బుధవారం ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ అధికారం కోల్పోయినా వైసీపీ నేతలు తమ అరాచకాలను, దాడులను కొనసాగిస్తున్నారని ఆరోపించారు. వైసీపీ నేతలు దాడులు చేస్తుంటే అరికట్టలేని స్థితిలో పోలీసులున్నారా అంటూ ప్రశ్నించారు. వైసీపీ మత్తు నుంచి పోలీసులు బయటకు రావాలంటూ హితవు పలికారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఐదేళ్లుగా విధ్వంసకాండ సృష్టించిన వైసీపీ నేతలు అధికారం కోల్పోయినా దాడులకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. ప్రజలు ఛీ కొట్టినా వైసీపీ నేతలకు ఇంకా సిగ్గురాకపోవటం శోచనీయమన్నారు. మరోసారి ఇలాంటి దాడులు జరగకుండా చూడాలని, శాంతిభద్రతల విషయంలో పోలీసు వ్యవస్థ కఠినంగా వ్యవహరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల నేతృత్వంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి దిశగా వెళ్తున్న క్రమంలో ఇలాంటి దాడులు ప్రగతి నిరోధకంగా మారుతాయని ఆళ్ళ హరి ఆందోళన వ్యక్తంచేశారు.

కామన్ సర్వీసెస్ సెంటర్‌తో సహకార సంఘాల బలోపేతం

విశాలాంధ్ర-గుంటూరు : సహకారం ద్వారా ఆర్థిక సమృద్ధిలో భాగంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆర్థిక బలోపేతానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాల్లో భాగంగా ప్యాక్స్‌ని మల్టీపర్పస్ సహకార సంఘాలుగా పనిచేయుటకు వీలుగా పూర్తిస్థాయిలో కంప్యూటరీకరణ జరిపి వాటిని కామన్ సర్వీస్ సెంటర్స్‌గా రూపొందించే కార్యక్రమం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టడం జరిగిందని ఎన్‌సీసీటీ కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ఎల్ఎన్‌టీ శ్రీనివాస్ అన్నారు. కామన్ సర్వీసెస్ సెంటర్ పోర్టల్‌లో నమోదు కాబడిన 1858 ప్రాథమిక సహకార సంఘాలకు శిక్షణ కార్యక్రమం స్థానిక సాయిబాబా రోడ్డులోని జీవీఆర్ అండ్ ఎస్ ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 24 చివరికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉమ్మడి 13 జిల్లాల్లోని 1858 ప్యాక్స్ శిక్షణ అందించడం జరుగుతు ందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాలు గుంటూరు జిల్లా నుంచి ప్రారంభించడం జరుగుతుందని ఈ నెల 26-27 తేదీలలో 138 పీఏసీఎస్ శిక్షణ పొందుతారని అన్నారు. ఈ సీఎస్‌సీ పోర్టల్ ద్వారా 300 రకాల సేవలు అందించడం వీలుపడుతుందని, ఈ సేవలు అందించడం ద్వారా సహకార సంఘాల ఆర్థిక వనరులను పెంపొందించుకోవడానికి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా సహకార అధికారి వీరచారి, డీసీసీబీ జనరల్ మేనేజర్ ఫణి కుమార్ పాల్గొన్నారు.

గీష్మశ్రీ కూచిపూడి నాట్యంలో ఉన్నత స్థాయికి ఎదగాలి

విశాలాంధ్ర-తెనాలి : ఎనిమిదేళ్ళ చిన్నారి గ్రీష్మశ్రీ కూచిపూడి నృత్యంలో ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర రాష్ట్రేతరంగా అవార్డులు రివార్డులు పొందిందని ఆ చిరంజీవికి విద్యాశాఖ ప్రోత్సాహం ఉంటుందని ఆర్జెడి బి.లింగేశ్వరరెడ్డి అన్నారు. తెనాలి అరవింద విద్యాకేంద్రం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన గ్రీష్మశ్రీ అభినందన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. సభకు అరవింద విద్యాకేంద్రం కార్యదర్శి, డైరెక్టర్, కొండపనేని సంపూర్ణ అధ్యక్షత వహించారు. మూడు రాష్ట్రాల గవర్నర్ల సత్కారం పొందిన గ్రీష్మశ్రీ గుంటూరు జిల్లా విద్యార్థిని కావడం జిల్లాకే గర్వకారణమన్నారు. ప్రతిభను ప్రోత్సహించడంలో విద్యాశాఖ ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. కేవలం నాలుగోతరగతి చదువుతూ కూచిపూడి నృత్యంలో విశేష ప్రతిభ చూపిన గ్రీష్మశ్రీను భవిష్యత్తులో ఉన్న స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.
సినీదర్శకుడు దిలీప్‌రాజా మాట్లాడుతూ ప్రోత్సామం ఉంటే గమ్యం చేరడం ఎంతమాత్రం కష్టం కాదని గ్రీష్మశ్రీ నిరూపించిందన్నారు. ప్రతిభకు ప్రోత్సాహం తోడైతే విజయం అంచును విద్యార్థులు అధిరోహించగలరని చెప్పారు. చిరంజీవి గ్రీష్మశ్రీని, ఆమె గురువు నాట్యాచార్య నిర్మలా రమేష్‌ను సంస్థ తరపున ఉపాధ్యాయులు, అతిధులు శాలువాలతో, పూలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఆర్.నిర్మల కుమారి, నందిపాటి శివకుమారి, సెక్రటరి వై.మోహనరావు, మండల విద్యాశాఖాధికారులు ఎం.లక్ష్మీనారాయణ, జయంత్‌బాబు, ఈదర పూర్ణచంద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు దుర్గికి ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి రాక

విశాలాంధ్ర-దుర్గి: మండల కేంద్రమైన దుర్గికీ మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం ఉదయం 9 గంటలకు రానున్నట్లు మండల వ్యవసాయాధికారి వై.అమీర్‌రెడ్డి బుధవారం తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో వ్యవసాయశాఖ ఆధ్వర్యన ఏర్పాటు చేసిన రైతులకు సబ్సిడీపై కందులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. కావున మండల రైతులు కార్యక్రమంలో పాల్గొని ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ధర్నాను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల దోపిడీకి నిరసనగా గురువారం ఉదయం 10 గంటలకు పిడుగురాళ్ల ఎంఈఓ ఆఫీసు వద్ద జరగనున్న ధర్నాను విజయవంతం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ పిడుగురాళ్ల పట్టణ సెక్రెటరీ కృష్ణ నాయక్ బుధవారం కోరారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజులు దోపిడికి నిరసనగా జరగనున్న ధర్నాలో మేధావులు, విద్యార్థులు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు, అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

చంద్రశేఖర్ అజాద్‌కు ఘన సత్కారం

విశాలాంధ్ర-వినుకొండ : అంకిత భావంతో నిజాయితీగా పనిచేసే వారికి ఆయా సంస్థల్లో సమాజంలో ఎప్పుడు గుర్తింపు ఉంటూనే ఉంటుందని ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు అన్నారు. విశాలాంధ్ర 72వ వార్షికోత్సవం సందర్భంలో భాగంగా ఈనెల 22వ తేదీన విజయవాడ విశా లాంధ్ర కార్యాలయ ఆవరణలో రాష్ట్రస్థాయి విశాలాంధ్ర ఉత్తమ జర్నలిస్టుగా ఎంపికై విశాలాంధ్ర విజ్ఞాన సమితి రాష్ట్ర సీపీఐ నేతలతో సన్మానించి సత్కరించబడ్డ పల్నాడు జిల్లా వినుకొండ పట్టణ విశాలాంధ్ర విలేఖరి యార్లగడ్డ చంద్రశేఖర్ అజాద్‌ను వినుకొండ పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి సీపీఐ కార్యాలయంలో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జీవీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు కే సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 26 ఏళ్లుగా వినుకొండలో విశాలాంధ్ర విలేకరిగా పని చేస్తున్న యార్లగడ్డ చంద్రశేఖర్ ఆజాద్‌ను రాష్ట్రస్థాయి ఉత్తమ జర్నలిస్టుగా ఎంపిక చేసి విశాలాం ధ్ర విజ్ఞాన సమితి సీపీఐ రాష్ట్ర కమిటీ సన్మానించి సత్కరించటం వినుకొండకు గర్వకారణమ న్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ ఆజాద్ గారితో గత 30 ఏళ్లుగా ఎంతో మంచి సంబంధాలు ఉన్నాయని ఎటువంటి వివాదాలకు చోటు లేకుండా సమస్యలు పరి ష్కార దిశగా వార్తలు రాస్తూ గుర్తింపు పొందారన్నారు. అలాగే ఫోటో గ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కూడా ఆజాద్‌ను ఘనంగా సన్మానించి సత్కరించింది. ఈ కార్యక్రమంలో బ్రహ్మాం, శ్రీను, శ్రీకాంత్, గుప్తా, కె భద్రయ్య, పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ పెద్ద ఎత్తున పాల్గొనడంతో సిపిఐ కార్యాలయం క్రిక్కిరిసి పోయింది.

ఛత్రపతి సాహు మహారాజ్ 151వ జయంతి

విశాలాంధ్ర వినుకొండ : రిజర్వేషన్ల పితామహుండు, తొలి బహుజన చక్రవర్తి ఛత్రపతి సాహు మహారాజ్ 150వ జయంతి జయంతి సందర్భంగా బుధవారం వినుకొండ పట్టణంలోని బహు జన సమాజ్ పార్టీ కార్యాలయం నందు చత్రపతి సాహు మహారాజ్ చిత్రపటానికి పూలమాలల తో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు వినుకొండ రాంబాబు మాట్లాడుతూ కొల్హాపూర్ సంస్థానంలో అప్పటి పరిస్థితులలో మార్పు కోసం రిజర్వేషన్లు అమలు చేసి గొప్ప సంస్కరణకు బీజం వేశారని కొనియాడారు. 151 ఏళ్ళ క్రితమే రిజర్వేషన్‌లకు శ్రీకారం చుట్టి దళిత బలహీనవర్గాలకు ఒక దిశా నిర్దేశం చేసిన సాహు మహారాజ్ ని భారతావనిలో పాలకులు మరచినా ప్రతి దళిత బహుజనులు గుర్తు చేసుకొని ఆ మహనీయుల అడుగుజాడల్లో నడవాలని కోరారు. కార్యక్రమంలో వినుకొండ పట్టణ ఉపాధ్యక్షులు, పల్నాడు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కంభంపాటి నాగ వంశీ, రాష్ట్ర మీడియా సమన్వయకర్త సంగం శ్రీకాంత్ రెడ్డి, పట్టణ ట్రెజరర్ ఏనుబరి వరప్రసాద్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులు చదువులో రాణించాలి

విశాలాంధ్ర-గుంటూరు : గిరిజన విద్యార్థులు చదువు లో రాణించాలని మోక్షిత్, రుషికా ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ బి.దుర్గాప్రసాద్ అన్నారు. గుంటూరు మహిళా ప్రాంగణంలోని గిరిజన వసతి గృహంలో విద్యార్థులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నోట్ బుక్స్, జామింట్రీ బాక్స్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. గిరిజన విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు కేతావతు పాండు నాయక్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా డీటీడబ్ల్యూఓ శిరిషా, హాస్టల్ హెచ్‌డబ్ల్యూఓ శిల్ప, గిరిజిన విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు ఆర్.అంజినాయక్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీరుపై వ్యాధులు ప్రబలితే వెంటనే తెలియజేయండి

విశాలాంధ్ర-పొన్నూరు : పురపాలక సంఘం ద్వారా త్రాగునీరు అందిస్తున్న నేపథ్యంలో పలు వార్డుల్లో లీకేజీలు, నీరు కలుషితమై ప్రభలే వైరల్ జ్వరాలు, ఇతర వ్యాధులు ప్రజలకు సోకిన యెడల వెంటనే మున్సిపల్ కార్యాలయంలోని 08643247737 ఫోన్ నెంబర్‌కి తెలియజేయాలని పొన్నూరు మున్సి పల్ కమిషనర్ నయుం మహమ్మద్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. త్రాగునీటిని కాచి చల్లార్చి ప్రజలు తీసుకోవాలని ఆయన సూచించారు.